
నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024


### మహిళా సంక్షేమమే...

## ప్రభుత్వ ధ్యేయం

**అధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో భరోసా కేంద్రం**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు మంత్రి సి. దామోదర రాజనర్సింహ.







మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; టీజింగ్ కు గురైన మహిళలు , అమ్మాయిలు ,పిల్లలు లైంగిక వేధింపులకు గురైన అమ్మాయిలకు,మహిళలకు,అత్తింటి వారి ఆగడల బారిన పడిన మహిళలు,గృహహింస కు గురైన మహిళల కోసం భరోసా కేంద్రం లో మహిళలకు రక్షణ కోసం, రాత్రి నిద్రించేందుకు వసతి కోసం,

వివరాలు 2లో

## కొమురవెల్లి రైల్వే...

## స్టేషన్‌కు శంకుస్థాపన

- ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికిన ఆలయ అధికారులు.
- ప్రజలకు రైలు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుంది.
- ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది.
- మోడీ అయాంలోనే అనేక అభివృద్ధి జరిగింది.



వివరాలు 6లో

దుబ్బాక రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతోపాటు..
గత ప్రభుత్వ నిధుల ద్వార పనులు పూర్తి చేయాలని..

## ప్రభుత్వానికి డిమాండ్

**: దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక రెవిన్యూ డివిజన్ త్వరితగతిగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని దుబ్బాక ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాల్లో తొలిసారిగా మాట్లాడే అవకాశం వచ్చిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధి లక్ష్యంగా తన గలాన్ని నిండు సభలో వినిపించారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తప్పనిసరి అన్నారు.ప్రస్తుతం దుబ్బాక నియోజకవర్గం రెండు జిల్లాలతో పాటు మూడు డివిజన్ పరిధిలో ఉన్నందున ప్రజలకు సమస్యగా మారిందన్నారు. దుబ్బాక రెవిన్యూ డివిజన్ అనేది నియోజకవర్గం ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సంబంధిత మంత్రులకు విన్నవించామని తెలిపారు. నిండు సభలో స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని మరోసారి దుబ్బాక రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని కోరారు దుబ్బాక మున్సిపాలిటీకి మంజూరైన నిధులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, అ నిధులకు సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించాలని విన్నవించారు. దుబ్బాక నియోజకవర్గం లో ఓ కాంగ్రెస్ నాయకుడు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రోటోకాల్ పాటించకుండా, ఇష్టా రీతిలో ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్నారని సభలో ప్రస్తావించారు. దీంతో నియోజకవర్గ ప్రజలు అయోమయానికి గురవుతున్నారని వివరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్న బిజెపి పార్టీ రఘునందన్ రావు కు ప్రోటో కాల్ పాటించినట్లు. ఆయన గుర్తు చేశారు. అభివృద్ధి పనుల్లో ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

వివరాలు 2లో

### నిబంధనలు పాటించని...

## పరిశ్రమలపై చర్యలు

- తీవ్ర ఉల్లంఘనలు ఉన్న పరిశ్రమలను మూసి వేయించాలి.
- పరిశ్రమకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని డిస్ప్లే చేయాలి.
- లేబర్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు.
- టిఎస్ఐఐసి ఆధ్వర్యంలో రెస్క్యూ కమిటీ ఏర్పాటు.



**జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; నిబంధనలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పి రూపేష్ తో కలిసి పటాన్చెరు మండలం పాశం మైలారం ఐలా భవనంలో ఐలా ప్రతినిధులు, టిఎస్ఐఐసి, పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక ,కార్మిక, వైద్య ఆరోగ్య,తదితర శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

వివరాలు 2లో

## సద్గురు సంత్ సేవాలాల్ జయంతి

**జిల్లా అదనపు కలెక్టర్ రమేష్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని లంబాడా సోదర, సోదరీమణులకు జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

వివరాలు 2లో

## మహిళా సంక్షేమమే...
# ప్రభుత్వ ధ్యేయం

**అధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో భరోసా కేంద్రం**



మొదటిపేజీ తరువాయి...

కౌన్సిలింగ్ కోసం ,న్యాయ సహాయం కోసం,అవసరమైన వైద్య సదుపాయాలను కల్పించడం కోసం ఆధునిక హంగులతో నూతన భవనాన్ని , పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి సి. దామోదర రాజనర్సింహ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, తో కలిసి 2 కోట్ల రూపాయలతో నిర్మించిన జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని షీ" టీమ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్లాండ్ ఫార్మ సి ఎస్ ఆర్ ఫండ్స్ సౌజన్యంతో అధునాతన భరోసా కేంద్రాన్ని నిర్మించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2022 ఆగస్టు నుంచి ఇప్పటివరకు 135 కేసులు నమోదు అయ్యాయని , వారికి సుమారు 27 లక్షల పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు. కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం చేయలన్నారు.చివరగా జడ్జిమెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు భరోసా కేంద్రం లో శారీరకంగా, మానసికంగా, లైంగికంగా సమాజంలో వేధింపులకు గురైన, అత్యాచారాలకు గురైనా బాధితులకు తక్షణం అండగా నిలిచేందుకు, పోక్సో కేసులలో మహిళలకు, పిల్లలకు స్వాంతన చేకూర్చడానికి కౌన్సిలింగ్, రిహాబిలేషన్ సెంటర్ గా ఈ భరోసా కేంద్రం ద్వారా పోలీసులు , మానసిక కౌన్సిలింగ్ నిపుణులు ద్వారా బాధిత మహిళలకు, పిల్లలకు అండగా నిలిచేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. బాధిత మహిళలకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తాయని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.మానసిక వేదనకు గురికాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందని తెలిపారు.భరోసా కేంద్రలు లేని జిల్లాలో త్వరలో ఏర్పాటు చేస్తాం అన్నారు. భరోసా కేంద్రంలో మంత్రివర్యులు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డి ఐ జి రెమా రాజేశ్వరీ , జిల్లా ఎస్ పి డాక్టర్ . బాలస్వామి , డి ఎం – హెచ్ ఓ చందు నాయక్ ,జిల్లా సంక్షేమాధికారిణి బ్రహ్మాజీ ,స్థానిక , మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్ , గ్లాండ్ ఫార్మ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## నిబంధనలు పాటించని...
# పరిశ్రమలపై చర్యలు

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం రాత్రి సాలిబరీస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ప్రమాదం జరిగినపుడు ఐలా తరఫున ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఆయా శాఖల అధికారులు ఏ విధంగా రెస్పాండ్ అయ్యారు? ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ప్రమాదం జరగడానికి గల కారణాలేంటి? ఆయా విషయాల పై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఫైర్ సేఫ్టీ మెజర్స్ లేని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న కంపెనీలను మూసివేయాలన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అన్ని కంపెనీలను తనిఖీ చేసి, పూర్తి నివేదికను అందజేయాలన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా లేబర్ గివెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని, వాటిని కార్మిక, టి ఎస్ ఐఐ సి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.జడ్ఎం టి ఐఐ సి ఆధ్వర్యంలో ఐలా, అనుబంధ శాఖల అధికారులతో రెస్క్యూ కమిటీ ఏర్పాటుచేసి, ఎవరెవరు ఏం చేయాలన్న విధులను పేర్కొనాలని సూచించారు. సంబంధిత కమిటీ అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనలు పాటిస్తున్నాయా లేదా పరిశీలించాలని, నిబంధనల ఉల్లంఘిస్తున్న పరిశ్రమలను మూసివేయాలన్నారు. పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలను, ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, భవన సెట్ బ్యాక్, కార్మిక సంక్షేమం కు తీసుకుంటున్న వివరాలు, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన కంపెనీ యజమాని, అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్లను కంపెనీ ముందు, ఆఫీస్ గోడపై డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రాపర్టీ టాక్స్ కట్టని కంపెనీలను మూసి వేయించాలని, ట్యాక్స్ కట్టిన తర్వాతే ఓపెన్ చేయాలని టి ఎస్ ఐఐ సి అధికారులకు సూచించారు.ఆయా పరిశ్రమలు పిసిబి నిబంధనల మేరకు పనిచేసేలా చూడాలని, ప్రజల ప్రాణాలకు హాని కల్పించే విధంగా ఉల్లంఘనలు జరుగుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని పి సి



బి అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తున్న పరిశ్రమల యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. లైసెన్సు అన్నింటిని చెక్ చేయాలని సూచించారు.ఫైర్ సేఫ్టీ నిబంధనలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికా రికి సూచించారు.అంతకుముందు కలెక్టర్ ,ఎస్పీ, ఆయా అధికారులబృందం మంగళవారం రాత్రి ప్రమాదం జరిగిన సాలిబరీస్ పరిశ్రమను పరిశీలించారు. వైటాల్, వెంకల్ కెమికల్ ఫ్యాక్టరీ,అరబిందో పరిశ్రమలను తనిఖీ చేశారు. అరబిందో పరిశ్రమలో ఫైర్ సేఫ్టీ నిబంధనలకు సంబంధించి సర్ ప్రైజ్ మాక్ డ్రిల్ చేయించి పరిశీలించారు. నిబంధనల ఉల్లంఘనలు గమనించిన పరిశ్రమలపై తక్షణమే పిసిబి ,రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశించారు. పరిశ్రమ కాలుష్యం చెరువులోకి వదులుతున్న సంబంధిత కంపెనీ పై చర్యలు తీసుకోవాలని పి సి బి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్, రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం ప్రశాంత్, ఆయా అనుబంధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులు, పటాన్చెరు డి.ఎస్.పి. తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతోపాటు..
## గత ప్రభుత్వ నిధుల ద్వార పనులు పూర్తి చేయాలని..
# ప్రభుత్వనికి డిమాండ్



**: దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**

మొదటిపేజీ తరువాయి...

దుబ్బాక రెవిన్యూ డివిజన్, ప్రోటోకాల్ విషయంపై ఇంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం రావడం పట్ల మాజీ సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు. తనపై నమ్మకంతో దుబ్బాక ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపించినందుకు దుబ్బాక ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



**బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

నిజాంపేట్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నాందేవ్ కూతురు అనారోగ్యంతో రైబో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గురువారం ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు గ్రామానికి చెందిన నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సద్గురు సంత్ సేవాలాల్ జయంతి

మొదటిపేజీ తరువాయి...

స్థానిక ద్వారక మీరా కాలనీ,నర్సాపూర్ రోడ్డు (ప్రభుత్వం బంజారా భవనం కోసం కేటాయించిన స్థలం ) లో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవల్లో ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘసంస్కరణ వాది అని, తన అద్వితీయ బోధనలతో బంజారాలను సన్మార్గంలో పయనింప జేసిన మహానుభావుడని కొనియాడారు. ఆధ్యాత్మిక మార్గంలోనే కాకుండా బంజారాల హక్కుల కోసం నిజాం, మైసూర్ పాలకులకు వ్యతిరేకంగా 18 వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సేవాలాల్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.లిపిలేని బంజారాల భాషకు ఒక రీతిని సమకూర్చింది సేవాలాల్ మహారాజేనని,ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు విలక్షణమైన దుస్తులు ఆభరణాలతో లంబాడాలు తమ సంస్కృతిని కాపాడుకున్నారంటే సేవాలాల్ మహారాజ్ కృషి ఫలితమేనని తెలిపారు. హింస పాపమని మత్తు ధూమపానం శాపమని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్ సమాజానికి ఆదర్శ పురుషుడిగా సేవాలాల్ మహరాజ్ నిలిచారని కొనియాడారు. బంజారా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు, జిల్లా మైన్స్ అధికారి జయరాజు, ఎస్ సి – ఎస్ ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయ లక్ష్మి, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.



# నేటి బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల పూర్తి మద్దతు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కు వామపక్ష విద్యార్థి సంఘాలు పూర్తిస్థాయి మద్దతు తెలుపుతున్నట్లు పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ తెలిపారు.గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోనీ అంబెద్కర్ సర్కిల్ లో పీడీఎస్.యు, ఎస్.ఎఫ్, ఏఐఎస్ఎఫ్ సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాలు నేతలు శ్రీకాంత్,ప్రశాంత్,జనార్ధన్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని, అశాయ భావాలను పాఠ్యపుస్తకాల్లోకి ప్రవేశపెడుతున్నారనీ విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు.

ఢిల్లీలో రైతులపై ప్రభుత్వం జరిపిన దాడిని ఖండించారు. దేశవ్యాప్త సమ్మెలో విద్యార్థులు,ప్రజలు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ జిల్లా కార్యదర్శి వి.విద్యానాథ్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్,పి డి ఏస్ యూ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ప్రణయ్ , హిమవంత్,జిల్లా నాయకులు వెంకట్,వెంకటేష్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకుడు షారుక్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లో నివాసం ఉంటున్న మండల పరిధిలోని మూసాపేట గ్రామానికి చెందిన గజవాడ శేఖర్(45) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో గుండెపోటు రాగా పెద్ద శంకరంపేట ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి సంగారెడ్డి లోని బాలాజీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శేఖర్ మృతి పట్ల ట్ల పెద్ద శంకరంపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులు తమ సానుభూతిని తెలుపుతూ శేఖర్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటామని తెలిపారు. మండల కేంద్రంలో బెజవాడ శేఖర్ అంతక్రియలు ఘనంగా నిర్వహించారు శేఖర్ మృతితో మూసాపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

# శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడవాలి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట కేంద్రంలోని ఎం.పీ.డీ.వో కార్యాలయ ఆవరణలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బంజారా సేవాలాల్ సంఘం ప్రతినిధి రమేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 3500 పైచిలుకు గోసంతిని పెంచి గోవు ద్వారా దేశమనుగడ ఉంటుందని. గోవును తల్లిగా భావించి సేవాలాల్ మహారాజ్ బ్రహ్మచారిగా ఉంటూ తన జీవితకాలంలో ఒక్క గోవును కూడా కసాయి వానికి అమ్మకుండా పెంచి అందరికీ మంచి సందేశాన్ని పంపిన ఆదర్శప్రాయుడని అన్నారు. అలాగే ప్రభుత్వాలు బంజారా గిరిజనులకు వివక్ష చూపుతున్నాయని శంకరంపేట మండలంలో 13 తండాలు ఉండగా సేవాలాల్ జయంతి జరుపుకోవడానికి కనీసం ఒక కమ్యూనిటీ హాల్ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు . కనీసం ఈ ప్రభుత్వమైనా పెద్ద శంకరంపేట కేంద్రంలో బంజారా కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేయాలని బంజారా జనాభాలో ఎక్కువ మంది నిరుపేదలే ఉంటారు కాబట్టి అందరికీ ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ. జంగం శ్రీనివాస్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్ . దేవేందర్.కళ్ళలి పెరుమాళ్ గౌడ్ . ఎం.పి.డి.ఓ.రఫిక్ హునిస. ఎం ఆర్.ఓ. గ్రేసి బాయ్.ఎంపీటీసీ రాజు , విట్టల్, గోపాల్, రమేష్, సుభాష్, గోపాల్. ప్రవీణ్. సర్దార్. అధిక సంఖ్యలో తండా ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



రాయపోల్, మేజర్ న్యూస్: రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురువారం ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులు ఒకరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుడుం శివలింగం మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని అన్నారు. ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించిన విద్యార్థులు తమ తోటి విద్యార్థుల ముందు ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈఓగా హర్షిత, మండల విద్యాధికారి అభినయ్, ప్రధానోపాధ్యాయురాలుగా శ్రీవల్లిక, ఉపాధ్యాయులుగా భరత్, భరణి, మారుతిలు వ్యవహరించారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : టిఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, గవర్నమెంట్ హై స్కూల్ సదాశివపేట, ఎస్ఎస్సి 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు, పోల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేట 10 వ తరగతి విద్యార్థులకు ఉచితముగా స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నేను చదివిన పాఠశాల విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అని ఉద్దేశముతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి గారు, ఉపాధ్యాయులు వెంకటరమణ, రాంరెడ్డి, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# స్వయంపరిపాలన దినోత్సవం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధించిన తీరు అందరిని ఆకట్టుకుంది. డీఈఓగా ఎ యాదగిరి, ఎంఈఓగా అజయ్, ఉపాధ్యాయులుగా మురహరి, సాయి, నర్సింహాగౌడ్, సుస్మిత, శివలీల, మమత, సౌమ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం ప్రసూన, ఉపాధ్యాయులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్, పాండురంగం, కిషోర్లు పర్యవేక్షించారు.

# ఘనంగా యావపూర్ లో విగ్ర ప్రతిష్ట ఉత్సవం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో ఈనెల 12 నుండి విగ్ర ప్రతిష్ట కార్యక్రమాలు మొదలై బుధవారం శివపార్వతుల విగ్రహ ప్రతిష్ట, గజ స్థంభం, చండీ హోమం రాజరాజేశ్వరి స్వామి వారి శాంతి కళ్యాణ్ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు యావపూర్ పురోగతులు గ్రామస్తులు కలిసి పురాతనమైన ఆలయాన్ని బుధవారం రోజున రాజరాజేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కళ్యాణం వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, గ్రామస్తులు ఇతర గ్రామాల నుండి అధిక సంఖ్యలో శివ భక్తులు పాల్గొన్నారు,

# రాజుల సొమ్ము రాళ్లపాలు

### – అన్న చందంగా తూప్రాన్ పాత తాసిల్దార్ వెహికల్ తీరు



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో ప్రభుత్వ సొమ్ముతో గత తాసిల్దార్ల సౌకర్యార్థం జీప్ ని కేటాయించడం జరిగింది. తూప్రాన్ పట్టణం జాతీయ రహదారిపై ఉండడం, మంచి రెవెన్యూ కేంద్రంగా పేరు తెలుసుకోవడంతో, ఉమ్మడి జిల్లాలోని ముఖ్యమైన అధికారులు ఒక అధికారిగా తాసిల్దార్ కు అప్పట్లోనే జీపును కేటాయించడం విశేషం. అయితే అది క్రమంగా నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరుకుంది. జీపు పాడైనప్పుడు ఎప్పటికప్పుడు రిపేరు చేయించినా సరిపోతుండె, కానీ ఒక్కసారి మూలన పడేసిన జీపును పట్టించుకున్న పాపని ఏ అధికారి పోలేదు. దీంతో అది పూర్తిగా శిథిలావస్థకు వచ్చి స్క్రాప్ దుకాణానికి వెళ్లే పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ దాన్ని స్క్రాప్ దుకాణం తరలించి వేలం వేసి దాని సొమ్మును ప్రభుత్వ ఖజానాలో డిపార్ట్ చేయాల్సిన అధికారులు తాసారం వహిస్తున్నారెందుకో! ఇప్పటికైనా శిథిలావస్థలో చేరిన జీపును ఆర్టిఏ అధికారుల అనుమతులతో స్క్రాప్ దుకాణానికి తరలించి, వేలం వేగా వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖజానాలో డిపాజిట్ చేస్తే, కొంతలో కొంతైనా ప్రభుత్వ ఖర్చులు లేదా ఇతరత్రా అవసరాలకు ఉపయోగపడే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.



# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

### : రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బంజారా భవన్ లో సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఉన్న గిరిజనులను ఒక తాటికి తీసుకొచ్చి వారి అభ్యున్నతకి ఎనలేని కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు లక్మన్ సింగ్ , ఉద్యానంద్ , ఉమాకాంత్ , సునీల్ సింగ్ , జితేందర్ యాదవ్, సతీష్ సింగ్ , ధర్మేందర్ యాదవ్ , శ్రీరామ్ తివారీ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పాలన దినోత్సవం

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్



మార్కుకు మేజర్ న్యూస్ : విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒకరోజు పాఠశాల నిర్వహణ బాధ్యతలను ఉపాధ్యాయులుగా తమ బోధన అనుభవాలను పంచుకున్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ లో స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో కలెక్టర్గా సంజయ్ సింగ్, డీఈవోగా అఖిల వ్యవహరించగా ప్రధానోపాధ్యాయులుగా నీలం భాను ప్రసాద్ సమర్థవంతంగా విధులు నిర్వహించారు ఎంఈఓ గా సాహితి డిప్యూటీ యశ్విత, ఎమ్మెన్వో గా దివ్య ఉపాధ్యాయులుగా దాదాపు 45 మంది విద్యార్థులు వారి విధులు నిర్వహించారు. తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం అందించారు ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఉపాధ్యాయులు శ్రీనివాసరావు రమణారావు ఇతర విషయ ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్,భూజాత, వందన,, పద్మా రెడ్డి, నాగేశ్వరరావు విద్యాధర్ రెడ్డి, సిద్దయ్య కృష్ణ భ్రమరాంబ సంతోష రజిని మునీర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీడీవో ఉమాదేవి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని దుబ్బాక నూతన ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆమె పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి కార్యాలయ సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు నూతన ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్యామల దేవి, ఎంపీఓ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ హల్దీ వాగులో దూకి మహిళ ఆత్మహత్య

### కుటుంబ సమస్యల కారణంగా ఈనెల 12 నా ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయింది



తూప్రాన్:-మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణ సమీపంలో హల్దీవాగులో దూకి మహిళ మృతి చెందిన ఘటన తూప్రాన్ లో చోటుచేసుకుంది. తూప్రాన్ ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చేగుంట మండలం మకరాజుపేటకు చెందిన బాలిశెట్టి సంతోషిని భర్త గతంలో మరణించాడు. దీంతో పెద్ద కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. చిన్న కుమారుడుతో కలిసి మకరాజుపేటలో ఉంటుంది. దీంతో కుటుంబ సమస్యల కారణంగా ఫిబ్రవరి 12న ఇంట్లోంచి బయటకు వెళ్ళిపోయింది. మృతురాలి తండ్రి రామచంద్రగౌడ్ పిర్యాదు తో చేగుంటలో 13న మిస్సింగ్ కేసు నమోదు అయింది. బుధవారం తూప్రాన్ హల్దివాగులో మహిళా శవం కనిపించిందని తెలియడంతో అక్కడికి వెళ్లి చూడగా బాలిశెట్టి సంతోషిందని గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపాడు.

# ఘనంగా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; సంగారెడ్డి పట్టణ పరిధిలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అని అభివర్ణించారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ నాగరిక సమాజానికి దూరంగా ఉంటూ అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, వారి జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్. సాంఘిక సమానత్వం కావాలంటూ, బంజారాలు ఆర్థికంగా బలపడాలలి అంటూ పలు బోధనలు చేశారని సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సదర్భంగా రఘు నాయక్ మాట్లాడుతూ వారి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వనీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంత్ సేవా లాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు, తాండా లను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేయడం, ఆత్మగౌరవ ప్రతీకగా బంజారా భవన్ నిర్మించి లంబాడీల జీవన విధానం, సంస్కృతిని తెలిపే విధంగా గ్యాలరీలు ఏర్పాటు చేసి,బంజారాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రఘు నాయక్, మోహన్ సింగ్, రవీందర్ నాయక్, రాము నాయక్, వినోద్ నాయక్, మహేష్ నాయక్, మేఘ రాజ్ నాయక్, సరేష్ నాయక్

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## -ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్



రాయపోల్, మేజర్ న్యూస్: నిరంతరం ప్రజల కోసం తమకలాన్ని అక్షరాలుగా మార్చుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ నిజాలను వెలికితీసే జర్నలిస్టుల పై దాడులు చేయడం సిగ్గుచేటని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు,సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు.జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ మన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తు వాస్తవాలను వెలుగులోకి తేస్తే జీర్ణించుకోలేక జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సరైనది కాదు అన్నారు. కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో అక్రమ మట్టి దందాలు జరుపుతున్న ఇసుక మాఫియా పై వార్త రాసిన విలేఖరి పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కులం పేరుతో దూషించి దాడి చేయడం పై మండిపడ్డారు. విధినిర్వహణలో ఉన్న విలేకరి పై పత్రికా స్వేచ్ఛకు వ్యతిరేకంగా దాడి చే యడానికి సిగ్గుచేటు అన్నారు. నోట్ల కట్టలవుతున్న మట్టి కుప్పలు అనే శీర్షికతో అక్రమ మట్టి తరలింపు కు సంబంధించిన వార్తను రాశాడని, కొమురవెల్లి రైల్వే స్టేషన్ కు సంబంధించిన వంతెన నిర్మాణ పనులలో భాగంగా తీస్తున్న మట్టిని అక్రమంగా కొంతమంది రియాల్టర్లు వెంచర్లకు తరలిస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ మట్టి వ్యాపారానికి సంబంధించిన వాస్తవాలను తెలుసుకున్న జర్నలిస్టు యాదగిరి వార్తను ప్రచురించడంతో వారి దందాకు అడ్డంపడుతున్నాడని కారణంతో తిమ్మా రెడ్డి పల్లె శివారులో స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న ముస్త్యాల యాదగిరిని అడ్డుకొని విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారన్నారు. వార్తను కవర్ చేసేందుకు వెళ్లి వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన రిపోర్టర్లపైన దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని అలాంటి మీడియా జర్నలిస్టుల పైన దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు అక్రమ వ్యాపారులు వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అక్కడక్కడ ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టుల భద్రతకు కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుపై దాడికి పాల్పడిని వారిని తక్ష ణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# పాత మున్సిపల్ కార్యాలయం వెనుక భాగంలో

## షెడ్ల ఏర్పాటును అడ్డుకున్న వ్యాపారులు



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్ స్థలంలో గురువారం కొందరు స్థానికేతర ముస్లింలు రేకుల షెడ్లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా అక్కడున్న కూరగాయల వ్యాపారులు అడ్డుకున్నారు. ఈ స్థలం తమదేనని కోర్టులో తమకే అనుకూలంగా తీర్పు వచ్చిందని చెబుతూ సుమారు 10 మంది స్థానికేతర ముస్లింలు సామగ్రితో వాహనాల్లో వచ్చి కూరగాయల మార్కెట్ వద్ద హల్ చల్ చేశారు. పాత మున్సిపల్ భవనం వెనుక ఉన్న ఖాళీ స్థలంలో రేకుల షెడ్లను వేయడానికి ప్రయత్నించారు. అందులో ఉన్న చెట్లకు సైతం రంగులతో నెంబర్లు వేశారు. కూరగాయల వ్యాపారులు షెడ్లను వేయకుండా అడ్డుకొని తిట్టారు . 50 ఏళ్ల నుంచి ఈ స్థలంలోనే కూరగాయలు అమ్ముతున్నామని. అప్పటినుండి లేనిది ఇప్పుడు వచ్చి మార్కెట్ స్థలంలో షెడ్లు ఎట్లా వేస్తారని నిలదీశారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది అక్కడికి వచ్చి షెడ్లు వేయడానికి తెచ్చిన ఇనుప పైపులను మున్సిపల్ ఆఫీసుకు తీసుకుపోయారు. ఇది ఇలా ఉండగా మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టడానికి కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయిన సమయంలో పాత కూరగాయల మార్కెట్ స్థలం వివాదం తెరపైకి రావడం పట్ల స్థానిక ప్రజలు కూరగాయల వ్యాపారులు దీన్ని ఎవరు లేవదీశారని పలు అనుమానాలను వ్యక్త పరుస్తున్నారు. కూరగాయల మార్కెట్లో షెడ్లు వేయడానికి వచ్చిన వ్యక్తులకు మున్సిపల్ కమిషనర్ కాజా మొజుద్దీన్ సహకరించినట్లు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కమిషనర్ ను వివరణ అడగగా కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చినట్లుగా చెప్పుకొని కొందరు ముస్లింలు షెడ్లు వేయడానికి వస్తే షెడ్లు వేయకుండా ఆపేసినట్లు తెలిపారు. మార్కెట్ స్థలంపై వచ్చినట్లుగా చెబుతున్న కోర్టు తీర్పు విషయాలను నిర్ధారించుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్‌కు శంకుస్థాపన

# చేసిన మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్

- కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి.
- ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికిన ఆలయ అధికారులు.
- ప్రజలకు రైలు ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుంది.
- ప్రజల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది.
- మోడీ అయాంలోనే అనేక అభివృద్ధి జరిగింది.







కొమురవెల్లి / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శించుకున్న అనంతరం కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ , రాజ్య సభ సభ్యులు లక్ష్మణ్, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తో కలిసి గురువారం రోజున కొమురవెల్లి (హాల్ట్) రైల్వే స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, అరుణ్ కుమార్ జైన్ ,జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా హాజరుఅయ్యారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కొమురవెల్లి గ్రామంలో కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రముఖ దేవాలయానికి ప్రతి సంవత్సరం, వేలాది మంది తీర్థయాత్రికులు ఈ ఆలయ పట్టణానికి ప్రధాన దైవం ఆశీర్వాదం కోసం వస్తారని, భక్తుల, ప్రజల, విద్యార్థుల సౌకర్యార్థం ఆలయ పట్టణ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, రైల్వే మంత్రిత్వ శాఖ మధ్య తెలంగాణలోని కొమురవెల్లిలో హాల్ట్ స్టేషన్‌ను ప్రారంభించేందుకు ఆమోదించడం జరిగిందన్నారు.నూతన హాల్ట్ స్టేషన్ ఈ ప్రాంతంలోని ప్రజల ఆకాంక్షలను నేరవేరుస్తూ మొదటి సారిగా రైలు అనుసంధానాన్నిఅందిస్తుందని తెలిపారు. ఈ స్టేషన్ మనోహరాబాద్-కొత్తపల్లి నూతన రైలు మార్గంలో ఉందని , ఇటీవల మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్టులో భాగమైన, మనోహరాబాద్ ? సిద్దిపేట రైలు మార్గాన్ని జాతికి అంకితం చేశారని అన్నారు. ప్రతిపాదిత కొమురవెల్లి స్టేషన్ ఇప్పటికే రైళ్లు రాకపోకలు సాగిస్తున్న లకుడారం మరియు దుద్దెడ స్టేషన్‌ల మధ్యనున్నదని,నూతనంగా నిర్మించబోవు స్టేషన్ బిల్డింగ్‌లో టిక్కెట్ల విక్రయం కోసం బుకింగ్ విండో, ప్లాట్‌ఫాం పై కప్పు, తగినంత వెలుతురు సౌకర్యం, ఫ్యాన్‌లు మరియు నిబంధనలకు అనుగుణంగా వేచియుండు గదులు వంటి ప్రయాణికుల సౌకర్యాలు అందించబడతాయని స్పష్టం చేశారు .కొమురవెల్లిలోని నూతన హాల్ట్ స్టేషన్ ప్రయాణికులకు సురక్షితమైన, వేగవంతమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రైలు ప్రయాణాన్ని అందిస్తుందని అన్నారు. ప్రతిపాదిత స్టేషన్ ఆలయం నుండి 3కిలోమీటర్ల దూరంలో ఉన్నందున రైలు వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. యాత్రికులతో పాటు విద్యార్థులు, చిన్న వ్యాపారులు, రోజువారీ ప్రయాణికులు, రోజువారీ కార్మికులకు కూడా ఈ స్టేషన్ ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. మనోహరాబాద్-కొత్తపల్లి నూతన రైలు మార్గం పూర్తిగా ప్రారంభించబడిన తర్వాత, వేములవాడ, భీమేశ్వరాలయం, కొండగట్టు, కోటి లింగేశ్వర స్వామి దేవాలయం మొదలైన ముఖ్యమైన యాత్రా స్థలాలను కలుపుతుందని తెలిపారు. ఈ స్టేషన్ ప్రాంతంలోని ప్రజల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుపడుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయామ్ లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగిందన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

## -బంజారా భవన్ కై తాసిల్దార్ కు వినతి



ఝరాసంగం,మేజర్ న్యూస్: బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ఝరాసంగం మండలంలోని వివిధ గిరిజన తండాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. బోజానాయక్ తండా పరిధిలోని వివిధ గిరిజన తండాల్లో,చిలేపల్లి తండాలలో సేవాలాల్ జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆలయాలలో పూజలు నిర్వహించి జెండాలను ఎగురవేశారు. అలాగే వీధుల్లో యువకులు ఉత్సాహంగా ర్యాలీలు చేపట్టారు. అనంతరం ఆయా గిరిజన తండాల చెందిన నాయకులు ఝరాసంగానికి తరలివచ్చి ప్రజాప్రతినిధులకు, అధికారులకు గిరిజనుల సమస్యలను తెలియజేసి పరిష్కరించాలని కోరారు. స్థానిక ఎంపీపీ దేవదాసుతో కలిసి మండల స్థాయిలో బంజారా భవన్ మంజూరు చేయాలని స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గిరిజన తండాలకు చెందిన నాయకులు సుధాకర్ జాదవ్, ప్రేమ్ సింగ్,శివాజీ రాథోడ్, సుభాష్ బానోత్, అఖిల్ రాథోడ్ ,వినోద్,రాజు, గోపాల్ , గణేష్, సికిందర్, ధనరాజ్, సురేష్,చింటు, సంతోష్ లు పాల్గొన్నారు.

# మోడీ పథకాలు దేశానికి ఆదర్శం..



## -కాంగ్రెస్ బాయ్‌కాట్ నినాదంతో ప్రచారం..
## -ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి..



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 15) ః ప్రదాని మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి బీజేపీలో చేరినట్లు చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి 500మందితో కలిసి ఆమె ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. అంతకుముందు షాబాద్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయోధ్యలో రామమందిరం నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని మండిపడ్డారు. 20శాతం ఉన్న ముస్లీం ఓట్ల కోసం 80శాతం ఉన్న హిందువులను కాంగ్రెస్ పార్టీ వదులుకుంటుందన్నారు. బీజేపీ ఎక్కడ ముస్లీంలకు వ్యతిరేకం కాకపోయిన కాంగ్రెస్‌పార్టీ రెచ్చగొట్టి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని బాయ్‌కాట్ అనే నినాదంతో రాబోయే ఎన్నికల్లో ప్రచారం చేసి బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అందరం కలిసికట్టుగా బీజేపీకి అండగా ఉండాలని తెలిపారు. మండలంలో తాను ఎంపీపీగా ఉండి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు దామరిగిద్ద ఎంపీటీసీ పరిధిలో రూ.40లక్షలతో ఫంక్షన్‌హాల్ నిర్మించడం జరిగిందన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారాల్లో డబ్బులు సంపాదించిన కొందరు రాజకీయం కోసం యువతను చెడగొడుతున్నారని, డబ్బులు ఎక్కువగా ఖర్చు చేసి యువతను మద్యానికి బానిస చేస్తున్నారని విమర్శించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మధ్యానికి బానిసలు కాకుండా చూడాలని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.

బీజేపీలో చేరిన వారు....

మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, యువనేత డాక్టర్ వైభవ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జంగం శివానందం, దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ వెంకటమ్మవిఠలయ్య, నాంచేరి మాజీ సర్పంచ్ అమరేందర్, మల్లారెడ్డిగూడ మాజీ ఉపసర్పంచ్ రాధికవెంకటేష్, ఊరెళ్ల గ్రామ అధ్యక్షులు యాదయ్య, బీఆర్ఎస్, ఉద్యమకారుడు నాగార్జున్‌రెడ్డి, బస్తేపూర్ మాజీ సర్పంచ్ జంగయ్య, ధర్మసాగర్ మాజీ ఉపసర్పంచ్ రాజీరెడ్డి, జాలగూడెం మాజీ సర్పంచ్ అనురాధఅమర్‌నాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షులు రాములు, నాయకులు వెంకటేష్, దేవర మోహన్‌రెడ్డి, రాజు,దయల రఘు, తంగడపల్లి శేఖర్, మల్గారి చంద్రశేకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, మచ్చేందర్, భార్గవ్‌రెడ్డి, సాయికిరణ్, సందీప్‌రెడ్డి, మల్లారెడ్డి, శశిపాల్‌రెడ్డి, గుర్రాల శ్రీనివాస్‌రెడ్డి, కావలి నవీన్, రఘు, శ్రీనివాస్ తదితరులు చేరారు.

## అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన చైర్మన్ మధమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15): తుక్కుగూడ మున్సిపాలిటీలో భూగర్భ డ్రైనేజీ పనులను మూడు లక్షల రూపాయాలతో గురువారం చైర్మన్ కంటేకార్ మధుమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ..తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజల సమస్యలను ఏప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని చైర్మన్ తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, రాగణమోని మల్లేష్ , జాపాల శ్రీనివాస్ చారి, జి జయ ప్రకాష్, ఎస్ రవి ,మహిళలు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి, పారిశుధ్య పనులపై కడ్తాల్‌లో గ్రామసభ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): కడ్తాల్ గ్రామపంచాయతిలో ఈనెల 7 నుండి 14వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనుల నిర్వాహణపై గురువారం ప్రత్యేక అధికారిణి, ఎంపిడిఓ సుజాత అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటుచేశారు. ఈ గ్రామసభకు ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాలు తదితరాలకు సంబంధించి చర్చించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు స్థానికంగా ఏవైనా సమస్యలుంటే తమదృష్టికి తెస్తే అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఆనంద్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సీతారాం దూళిపాళ పుణ్య దంపతుల సేవ



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న 206 మంది విద్యార్థులకు సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించడానికి ముందుగా విద్యార్థులు ఆకలితో అలమటించకుండా సరియైన సమయానికి మణికొండలోని ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ పుణ్య దంపతుల యొక్క పెండ్లి రోజు సందర్భంగా హల్దిరామ్ ముర్మర ప్యాకెట్లు వీఆర్ ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, కన్వీనర్ నిర్మల్ చంద్‌లు కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్రరెడ్డి, సామాజిక అనుసంధాన కర్త శివరామక్రిష్ణ, గోల్డెన్ ఓరియెల్ అపార్ట్‌మెంట్‌లో నివసించే వరిష్ట నాగరికుల సంఘ సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్, ఎంపిడిఓలకు రవీందర్‌రెడ్డి సత్కారం



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): కొత్తూర్ మండల నూతన తహసీల్ధార్‌గా బాధ్యతలు చేపట్టిన రవీందర్‌రెడిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన అరుంధతిలను గురువారం కొత్తూర్ మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల అధికారులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ కొత్తూర్ మండలాభివృద్ధికి, స్థానికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బ ంది ఉన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి15):గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు గురువారం జల్ పల్లి మున్సిపాలిటీ,సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవానికి బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సంత్ సేవాలాల్ మహారాజ్ అని అభివర్ణించారు.సమాజానికి ఆయన చేసిన సేవలను మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, యంజల అర్జున్, సూర్ రెడ్డి సత్తిరెడ్డి, వెంకటేష్ నాయక్, బాబు నాయక్, రవి నాయక్, సిద్దు, భాస్కర్ నాయక్, శివ నాయక్, తిమ్మారెడ్డి, సైద్ పటేల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలు

### పాల్గొన్న జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి15):మైనార్టీల సంక్షేమానికి కృషి చేసే నాయకుడు షబ్బీర్ అలీ అని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ భారీ.ఎస్సీ ఎస్టీ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా గురువారం వారి నివాసానికి వెల్లి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు.అనంతరం షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ స్కూల్ లో కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మతిన్ షరీఫ్,ముజఫర్ అలీ, సాదిక్, యూనుస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమావేశం



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః రాబోయో ఎంపి ఎలక్షన్‌లో భాగంగా మున్సిపల్‌లోని కాంగ్రె స్ పార్టీ కార్యవర్గం అనుసరించాల్సిన వ్యూహ లను మరియు తీసుకొవాల్సిన కార్యాచరణ ప్రణాళికలను గురించి మాజీ ఎంపి టిపిసిసి క్యాంపెనింగ్ కమిటి చైర్మన్ మధుయాష్కిగౌడ్‌తో గురువారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెల్లా నరసింహరెడ్డితో కలిసి గాంధీభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు జితేందర్, కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మైనారిటి విభాగం అధ్యక్షులు షేక్ హాజీ, కౌన్సిలర్ పురుషోత్తం మరియు ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న జెయింట్ కలెక్టర్ చంద్రశేఖర్.. సంగారెడ్డి మేజర్ న్యూస్.. సంగారెడ్డి పట్టణంలోని ఊరేగింపు మహోత్సవం వైభవంగా జరిగింది... సంగారెడ్డిలో సద్గురు శ్రీ సేవాలాల్ మహరాజ్ 285 జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు... సంగారెడ్డి పట్టణంలోని బంజారా అరాధ్య దైవం, సద్గురు శ్రీశ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 285జయంతి సేవా కార్యక్రమాల్లో పాల్గొని సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ





పురపాలక సంఘం. ఆటపాటలతో నృత్యాలతో వైభవంగా జరిగిన ఊరేగింపు మహోత్సవంలో ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల బ్రహ్మచారి సేవాలాల్ గారుగిరిజన జాతి కి దిశ నిర్దేశం చేసి,ఆచార వ్యవహారాలను,సంస్కృతి-సాంప్రదాయ లను కాపాడాలని అహింస మార్గంలో నడవాలని,ప్రపంచ శాంతి కై పాటుపడాలని,జాతి మొత్తం ను జాగృతం చేసిన మహాపురుషుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చందర్ మెగా రాజ్ నాయక్ రవి నాయక్ గణేష్ నాయక్ లచ్చిరామ్ గిరిజన సంఘం నాయకులు మోహన్ సింగ్ నాయక్, రాజురాథోడ్, డాక్టర్ హరిసింగ్, అంబర్ సింగ్, దుల్యానాయక్, పూల్ సింగ్, ప్రకాష్ నాయక్ మరియు మహిళలు ఉన్నారు.

# అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రదానాచార్య నరేష్ కుమార్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సువర్ణప్రాసన సంస్కారం చిన్నపిల్లల్లో బుద్ధి మాంద్యము తగ్గడం కోసం, జ్ఞాపక శక్తి పెరగడం, రోగ నిరోధక శక్తి పెరగడానికి, చురుకుదనం, బలాన్ని పెంచడానికి, కలర్ కాంప్లెక్స్ పెంచడానికి, రోజువారి చదువుల్లో గ్రహణ శక్తి, వినే శక్తి పెరగడం కోసం, జెనెటికల్గా ఇంప్రూవ్ కోసం స్వర్ణప్రాసన సంస్కారం నెల రోజులకు ఒకసారి వొచ్చున వచ్చే పుష్యమి నక్షత్రం రోజున వేయడం మన హిందూ సంప్రదాయంలో తరతరాలుగా వస్తున్నటువంటి ఆచారమని సరస్వతీ శిశు మందిర్ ప్రదా నాచార్య మోతుకు నరేష్ కుమార్ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. సువర్ణప్రాసనము అంటే స్వర్ణ భస్మం యొక్క మేలు కలయిక ద్వారా నెయ్యి మరియు తేనెతో కలిపి ఇవ్వబడినది అని అర్థం అని అన్నారు. ఇది ఒకసారి మొదలు పెడితే కనీసం మూడు సంవత్సరముల వరకు ప్రతి నెల క్రమం తప్పకుండా పుష్యమి నక్షత్రం రోజున వేయించాలని కోరారు. బయట మార్కెట్లో అనేక కంపెనీలు దీనిని ఆఫర్ చేస్తూ ఉన్నాయనీ, కానీ అందులో సువర్ణ బస్వం ఎంతవరకు ఉంది అనేది ప్రశ్నార్థకమేనని చెప్పారు. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి మన సరస్వతి విద్యాపీఠం అఖిల భారతీయ శిక్షా సంస్థ గుజరాత్ లోని గాంధీ ధామ్ లో ఈ సువర్ణ ప్రాసనని సొంతంగా తయారు చేసి మన అన్ని శిశుమందిరాలకి సరఫరా చేస్తూ ఉన్నారని అన్నారు.ఇట్టి సువర్ణ ప్రాసన ఔషధాన్ని బయటకి మనవాళ్లు ఇవ్వడం జరగదు కేవలం శిశుమందిర్ లో మాత్రమే ఇస్తారని తెలిపారు.మన శిశు మందిర్ లో వేసేది స్వతహాగా మన సంస్థవారే తయారు చేసినదని అన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే మీ పిల్లల యొక్క పేరు శ్రీ సరస్వతీ శిశు మందిర్ సిద్దిపేట యందు నమోదు చేసుకోగలరని తెలిపారు.పూర్తి వివరాలకు 9966932727 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ రాంరెడ్డిపేట్ గ్రామానికి చెందిన డీలర్ నారాయణ కుమారుడు సంతోష్ కుమార్ వివాహం గురువారం మాసన్ పల్లి ఫంక్షన్ హాల్ లో జరగగా ఆ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మహా రెడ్డి విజయ్ పాల్ రెడ్డి వారితో పాటు యువ నాయకురాలు మహా రెడ్డి శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి జిల్లా కో ఆప్షన్ సభ్యులు అలీ నాయకులు ఈశ్వర్ దుర్గారెడ్డి సాయిరాం బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ జయంతి



కంగ్టి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కంగ్టి గ్రామంతో పాటు మండలం లోని ఆయా గ్రామాల తాండ లలో తమ ఆరాధ్య దైవ గురువు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జన్మదిన వేడుకలు ఘనంగా జరపు కున్నారు. గురువారం శ్యామ్ రావు మహారాజు ఆధ్వర్యంలో యువత ర్యాలీ నిర్వహించారు. తాండలలోని దేవాలయాలు, మందిరలా వద్ద భోగు భండర్ కార్యక్రమం నిర్వహించి ప్రసాదాన్ని పొందారు. సేవాలాల్ మహారాజ్ బంజరులకు అందరిని ఏకతాటి పై తీసుకొచ్చి బ్రిటిష్ వారితో, నైజం నవాబు తో యుద్ధం చేసి తమ జాతిని కాపాడికున్నారని బంజారులు తెలిపారు. గురువు చూపిన బాటలో బంజారులు అడివిని విడిచి పెట్టి జనాలలో కలిశారని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి బంజరులకు ప్రతి ఒక్కరు, విద్యను అభ్య సించాలని, చెడు వ్యసనకు దూరంగా ఉండాలని, తల్లి దండ్రులకు పూజించాలని, ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలని, పలు సూచనలు చేశారు. అనంతరం దేవాలయాల వద్ద అన్నదానం నిర్వహించారు. యువకులు, సోదరి, సోదరులు కలిసి ర్యాలీ ని నిర్వహించారు, జై సేవాలాల్ జై జై సేవాలాల్ అనే నినాదం చేశారు. ఈ కార్యక్రమం లో ముకుంద నాయక్ తాండ, రాజారామ్ తాండ, రామ్ షింగ్ తాండ జిర్గి తాండ బీంరా తాండ, సాదు తాండ గ్రామస్థులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న యువ నాయకురాలు శ్రేయ రెడ్డి





నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రములో జరుగుతున్న శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొని బంజారా సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి కూతురు యువ నాయకురాలు మహా రెడ్డి శ్రేయ రెడ్డి వారితో పాటు జాగృతి జిల్లా నాయకులు అరుణ్ రాజ్ సర్పంచ్ లు గోవింద్ గంగారం రమేష్ శ్రీనివాస్ శేఖర్ బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు

# అన్నారం బీఆర్ఎస్ ఎంపీటీసీ లక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరిక

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పటాన్ చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్

గుమ్మడిదల మేజర్ న్యూస్:అన్నారం ఎంపీటీసీ -1 లక్ష్మి, వారి కుమారుడు బాలకిషన్, నాయకులు మెడిపల్లి పాపయ్య, బేగరి యాదగిరి, దప్పు శ్రీనివాస్ గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కౌన్సిలర్ వి.చంద్ర రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసి ప్రధాన కార్యదర్శి



నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ రాంరెడ్డిపేట్ గ్రామానికి చెందిన డీలర్ నారాయణ కుమారుడు సంతోష్ కుమార్ వివాహం గురువారం మాసన్ పల్లి ఫంక్షన్ హాల్ లో జరగగా ఆ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీటీసీ కృష్ణ యువ నాయకులు ప్రవీణ్ గౌడ్ అశోక్ వెంకన్న సేట్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు